# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 27 ఏప్రిల్, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– ఆర్.రాఘవేంద్ర,** సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయం తరపున

**విషయం : యుటిలిటీ (యు1) రిజర్వ్ జోన్ రద్దు చేయాలని కోరుతూ...**

**అయ్యా!**

అమరావతి రాజధాని ప్రాంతంలో తాడేపల్లి, కుంచనపల్లి, కొలనుకొండ గ్రామాల రైతుల భూములు అమ్మకాలు, కొనుగోళ్ళు నిషేధిస్తూ విధించిన యుటిలిటీ (యు1) రిజర్వు జోన్ నిబంధన రద్దు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి కోరుతోంది.

అమరావతి రాజధాని ప్రాంతంలో తాడేపల్లి, కుంచనపల్లి రెవెన్యూ గ్రామాల్లో అతి సారవంతమైన 178 ఎకరాల భూమిని తెలుగుదేశం ప్రభుత్వ హయాములో యు–1 రిజర్వు జోన్‌గా ప్రకటించారు. రైతులు అభ్యంతరాలు చెప్పినా అనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. అప్పటి ప్రతిపక్ష పార్టీ వై.సి.పి, సిపియం, సిపిఐతో కలిసి రైతుల పక్షాన ఆందోళనలో పాల్గొన్నది. మీరు నాటి ప్రతిపక్షనేతగా పాదయాత్రలో అధికారంలోకి వస్తే ఒక నెల రోజుల్లో యు–1 జోన్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. 3 సంవత్సరాలుగా రైతులు అనేక సార్లు విన్నపాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం రిజర్వు జోన్ తొలగించలేదు. గత 6 సంవత్సరాల కాలంలో కుటుంబ, విద్య, వైద్య అవసరాలకు భూములు అమ్ముకోవాలన్నా కొనేవారు లేక రైతులు నష్టపోతున్నారు.

320 మంది రైతుల భూముల్ని యుటిలిటీ రిజర్వ్ (యు1) జోన్‌గా ప్రకటించి, భవిష్యత్ అవసరాల కోసం ఈ భూమిని వినియోగించుకుంటామని, అప్పటి వరకు ఆ ప్రాంతంలో ఎటువంటి లే అవుట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు అవకాశం లేకుండా నిబంధన పెట్టారు. ఇది రైతుల ఆర్థిక కార్యకలాపాలకు శరాఘాతంగా మారింది. విద్యా, వైద్యం అవసరాలకు, లేదా పిల్లల వివాహాలకు అమ్ముకోవడానికి వీలుగా రిజర్వు జోన్ రద్దు చేయాలి.రైతులకు నష్టకరమైన ఈ నిబంధనను తక్షణం ఎత్తివేయాలని, ఆ భూములను యు 1 రిజర్వు జోన్ నుండి మినహాయించాలని కోరుతున్నాను.

**యు1 జోన్ సర్వే నంబర్లు :**

**(1) ఉండవల్లి** : 44, 67, 68, 69, 71, 72, 73, 92, 93, 95, 96, 97, 99 నుండి118 వరకు, 119లో కొంత, 120లో కొంత.

**(2) కొలనుకొండ, కుంచనపల్లి :** 1, 2, 50, 77, 78, 79, 80, 236, 237, 246, 245, 247, 248, 250, 251, 252, 253, 275, 280, 281, 282, 284, 285, 286లో కొంత, 287లో కొంత, 288, 289, 291.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి